# కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే

- ఇది బీజేపీ, కాంగ్రెస్ పన్నాగమే
- కేసు విచారణలో ఉండగానే అరెస్ట్ చేస్తారా..?
- కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసేందుకే దుర్మార్గపు చర్య
- మండిపడుతున్న ప్రజాస్వామికవాదులు, బీఆర్ఎస్ శ్రేణులు
- జగిత్యాలతోపాటు పలుచోట్ల నిరసనలు
- నేడు పెద్ద ఎత్తున ఆందోళనలు

ముస్తాబాద్: మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ/సిరిసిల్ల టౌన్/సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట, మార్చి 15: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై తెలంగాణవాదులు, బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహిస్తున్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికమని, రాజకీయ కుట్రలో భాగమని మండిపడుతున్నారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న తరుణంలో ఆమెను ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడాదిన్నర కాలంగా కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఈడీ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నా మహిళ అని కూడా చూడకుండా విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారని, మహిళల హక్కులను కాలరాస్తున్నారని సుప్రీం కోర్టులో కవిత కేసు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ రోజు కేసు విచారణ జరుగాల్సి ఉందని, కవిత తరపు న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో ఈ నెల 19కి వాయిదా పడిందని చెబుతున్నారు. ఇది విచారణ సాగుతుండగానే అరెస్ట్ చేయడం ఏంటని ప్రజాస్వామిక వాదులు ప్రశ్నిస్తున్నారు. ఈ అరెస్ట్ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని మరో పక్క న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒక చోట కేసు నమోదై మరో చోట అరెస్ట్ జరిగినప్పుడు ట్రాన్సిట్ వారెంట్ పొంది అరెస్ట్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను పట్టించుకోకపోవడం పూర్తిగా అప్రజాస్వామికని ఖండిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోజే అరెస్ట్ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసే ప్రయత్నయని, ఇది అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న నాయకురాలు కవితను కావాలనే వేధింపులకు గురి చేస్తున్నారని, శని, ఆదివారాలు సెలవు దినాలని తెలిసే శుక్రవారం ఉద్దేశ పూర్వకంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రజాస్వామిక విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని, వాళ్లకు అనుకూలంగా లేని నేతలపై ఈడీ, సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నదని ధ్వజమెత్తారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ కుట్ర పన్ని అరెస్ట్ చేయించాయని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని బీజేపీ నాయకుల కనుసన్నల్లోనే ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారని, అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకరించిందని ఆరోపిస్తున్నారు. అయినా అక్రమ కేసులు, అరెస్ట్‌లు తమకేమీ కొత్తకాదని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని స్పష్టం చేస్తున్నారు. అరెస్ట్‌ను ఖండిస్తూ శుక్రవారం రాత్రి జగిత్యాలతో పాటు పలుచోట్ల నిరసనలు తెలిపారు. కేంద్రానికి వ్యతిరేకంగా నినదించారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు శనివారం జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు చేసేందుకు సిద్ధమయ్యారు. పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి పాల్గొననున్నారు.

### రాజకీయ కక్షతోనే..

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న తరుణంలో రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసింది. దీని వెనుక కేంద్రం పాత్ర ఉన్నది. ప్రాథమిక ఆధారాలు లేకుండానే అదుపులోకి తీసుకోవడం అప్రజాస్వామికం. బీజేపీకి అనుకూలంగా ఉంటే కేసులు మాఫీ అవుతయ్. ప్రజల పక్షాన పోరాడుతున్న వారిని కేంద్రం దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకొని ఇబ్బందిపెడుతున్నది. ఈ కోణంలోనే కవితను అరెస్టును చేయడం దుర్మార్గం. ఈ ఘటనను ఖండిస్తున్నం.

- చల్మెడ లక్ష్మీనరసింహారావు, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి

### ఇది దుర్మార్గపు చర్య

కల్వకుంట్ల కవిత అరెస్ట్ వెనక రాజకీయ కుట్ర దాగి ఉన్నది. కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉండగా, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడులకు ముందురోజు అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య. కవిత అరెస్ట్ వెనక కాంగ్రెస్, బీజేపీల కుట్ర స్పష్టంగా బయటపడింది. బీఆర్ఎస్ నాయకులకు కేసులు, అరెస్టులు కొత్త కాదు. తప్పకుండా ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన ఉండి పోరాడుతాం. ప్రజా సమస్యలపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు.

- తోట ఆగయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు (ఎల్లారెడ్డిపేట)

### ఎదుర్కొనలేకనే కక్షసాధింపు

ఎన్నికలు ఏ రాష్ట్రంలో అయితే ఉంటాయో అక్కడికి మోదీ కన్నా ముందు ఈడీ వెళ్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కల్వకుంట్ల కవితకు ఈడీ నోటీసులు పంపింది. మళ్లీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ సమయంలో దాడులు చేసింది. రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనలేకనే బీజేపీ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నది. కవిత అరెస్ట్ దుర్మార్గమైన చర్య. కోర్టులో కేసు ఉండగా, అరెస్టు చేయడం సరికాదు.

- జిందం కళ, మున్సిపల్ చైర్‌పర్సన్ (సిరిసిల్ల టౌన్)

### అప్రజాస్వామికం

రాజకీయ కక్ష సాధింపు కోసమే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన్రు. అప్రజాస్వామ్యంగా వ్యవహరించిన్రు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన్రు. అరెస్ట్ చేయమని చెప్పి, సోదాలు చేసిన్రు. తమకు అనుకూలంగా ఉండని పార్టీలు, నేతలపై కేంద్రం కక్షపూరితంగా ఈడీ కేసులతో వేధిస్తున్నది.

- గజభీంకార్ రాజన్న, తంగళ్లపల్లి మాజీ ఎంపీపీ (సిరిసిల్ల రూరల్)

### బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

ముస్తాబాద్, మార్చి 15: ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం రాత్రి ధర్నా చేపట్టారు. ఎన్నికల ముందు పార్టీని ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయేలా చేయడమే పనిగా కేంద్రం ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, నాయకులు సంతోష్‌రావు, రమేశ్‌రెడ్డి, నవాజ్, జానాబాయి, సర్వర్‌పాషా, శ్రీనివాస్, మల్లేశ్‌యాదవ్, శేరయ్య, నాయకులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

★I, KORANDLA SANDHYA RANI, D/o. Anantha Reddy, R/o. 5-24/10/3/D, Govindpalli, Jagityal, TS, have Changed My Name as AMIREDDY LAVANYA, W/o. Ramanja Reddy.
NT-328409

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


# వస్త్ర పరిశ్రమకు చేయూతనివ్వండి

- ఆర్డర్లు, బకాయిలు విడుదల చేసి నేతన్నలను ఆదుకోవాలి
- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి



ఆసాముల దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, మార్చి 15 (నమస్తే తెలంగాణ): వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలకు ఉపాధి కల్పించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని చేనేత జౌళీశాఖ కార్యాలయం వద్ద 11 రోజులుగా ఆసాములు దీక్ష చేస్తుండగా, శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిందం చక్రపాణి మాట్లాడుతూ, తీవ్ర సంక్షోభం నుంచి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ గత ప్రభుత్వం అందించిన సహకారంతో గట్టెక్కిందన్నారు. వేల కోట్ల వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లు ఇవ్వడంతో పదేండ్ల పాటు నిరంతరాయంగా పరిశ్రమ నడిచిందని, కార్మికులకు చేతినిండా పనితో పాటు తగిన వేతనం కల్పించేలా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పలు నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. యారన్ సబ్సిడీ నుంచి మొదలు త్రిఫ్ట్, వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి వస్త్ర ఉత్పత్తుల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. వస్త్ర ఆర్డర్లు లేక, బకాయిలు రాక, మూడు నెలలుగా సాంచాలు బంద్ పెట్టడంతో కార్మికులు పని లేక పస్తులు ఉంటున్నారని తెలిపారు. ఆదుకోకుంటే మళ్లీ ఆకలి చావులు, బలవన్మరణాలకు పాల్పడితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. బీఆర్ఎస్ పాలనలో మంచిగా బతికిన నేతన్నలు నేడు బజారున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నేతన్నలు, ఆసాములు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని, సమస్యలు పరిష్కారమయ్యే వరకు వెన్నంటి ఉండి పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ కార్మికుల వెన్నంటి ఉన్నారన్నారు. రాజకీయాలకతీతంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే వస్త్ర ఆర్డర్లు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, నాయకులు బొల్లి రామ్మోహన్, గుండ్లపల్లి పూర్ణచందర్, వెంగళ శ్రీనివాస్, ఆసాముల సంఘం కార్యదర్శి రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ‘పది’ విద్యార్థులకు రామన్న గిఫ్ట్

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు

- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పరీక్షా సామగ్రి అందజేత

సిరిసిల్ల రూరల్, మార్చి 15: పదో తరగతి విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరీక్షా సామగ్రి పంపించారు. కాగా, తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సింగిల్ విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్ అందజేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు గిఫ్ట్‌లు పంపించిన కేటీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ అబ్బాడి అనిల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రామచంద్రం, అఫ్రోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

సిరిసిల్ల రూరల్/వీర్నపల్లి, మార్చి 15: తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన బీఆర్ఎస్‌వై నేత బొల్లం శ్రీనివాస్‌గౌడ్ తల్లి ఇటీవల మృతి చెందారు. కాగా, శుక్రవారం శ్రీనివాస్‌గౌడ్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. వీర్నపల్లి మండలం కంచర్ల బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు కమటం ప్రశాంత్ తండ్రి రాజేశ్వర్ ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. ఆయన వెంట సింగిల్ విండో మాజీ చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, సతీశ్‌రెడ్డి, నర్ర శ్రీను, సెస్ డైరెక్టర్ మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్, కేటీఆర్ పీఏ గణ్‌రాజ్, యూత్ మండలాధ్యక్షుడు దేవరాజు, నేతలు లింబాద్రి, మహేందర్, అంజయ్య, నర్సయ్య, సురేశ్, సత్తయ్య ఉన్నారు.

వీర్నపల్లి: ప్రశాంత్‌ను పరామర్శిస్తున్న తోట ఆగయ్య


**HDFC బ్యాంక్ లిమిటెడ్**

HDFC BANK We understand your world

డి.నం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్ - 500 016. **మొబైల్:** +91-9010878625.

**లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూలు 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **HDFC బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన వినియోగదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీ చేశారు. **వివరాలు దిగువ ఇవ్వబడినవి:**

| వినియోగదారు పేరు | 13(2) నోటీసు తేది | నోటీసు మొత్తం |
|---|---|---|
| చీకోటి బాలకిషన్ | 13/07/23 | రూ. 21,07,788/- (ఇరవై ఒక్క లక్షల ఏడు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) |
| **స్థిరాస్తుల వివరణ:** 1) తెలంగాణ, కరీంనగర్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్, శివనగర్ వద్ద గల 130.20 చదరపు మీటర్లకు సమానమైన 155.00 చదరపు గజాల విస్తీర్ణపు భూమి, నం. 12-7-86 గల గ్రౌండ్ & మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి నివాసిత ఇల్లు (ప్లింత్ ఏరియా 669 చదరపు అడుగులు) యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. **సరిహద్దులు:** తూర్పు: 21' వెడల్పు రోడ్డు, పశ్చిమం: సిహెచ్. శ్రీనివాస్ ఇల్లు నం. 12-7-93, ఉత్తరం: 17' వెడల్పు రోడ్డు, దక్షిణం: బింగి అంబదాస్ ఇల్లు నం. 12-7-76. | | |
| మొహమ్మద్ వహీద్ | 22/07/23 | రూ. 34,36,201/- (ముప్పై నాలుగు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల ఒక్క రూపాయలు మాత్రమే) |
| **స్థిరాస్తుల వివరణ:** 1) తెలంగాణ, జగిత్యాల జిల్లా, జగిత్యాల టౌన్, ఇస్లాంపూర వద్ద గల సర్వే నం. 1417/బి లోని 330 చదరపు గజాలు లేదా 277.2 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమి, ఇంటి నం. 4-3-180 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. **సరిహద్దులు:** తూర్పు: ఆశాలు భూమి, పశ్చిమం: కె. నారాయణ భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పి. ఎల్లయ్య భూమి. | | |
| శ్రీ తిరుమల ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: బీరెల్లి గురువయ్య | 24/07/23 | రూ. 15,47,771/- (పదిహేను లక్షల నలభై ఏడు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) |
| **స్థిరాస్తుల వివరణ:** 1) తెలంగాణ, జగిత్యాల జిల్లా, జగిత్యాల మున్సిపాలిటీ, జగిత్యాల టౌన్ & మండలం, పురానిపేట్ వద్ద గల 152 చదరపు గజాలు లేదా 127.81 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమిలో 293 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నం. 3-3-74 గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. **సరిహద్దులు:** తూర్పు: రోడ్డు, పశ్చిమం: వి. సత్యనారాయణ ఇల్లు (ఇంటి నం. 3-3-101), ఉత్తరం: న్యాలం వజ్ర ఇల్లు (ఇంటి నం. 3-3-74/1), దక్షిణం: కొండూరి శివయ్య ఇల్లు (ఇం.నం. 3-3-73/1) | | |
| యునైటెడ్ మోటార్స్, ప్రాతినిధ్యం వహించు దాని అధీకృత సంతకందారు: శ్రీ మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ బషీర్ | 13/07/23 | రూ. 44,82,844/- (నలభై నాలుగు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) |
| **స్థిరాస్తుల వివరణ:** 1) తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల, కరీంనగర్ జిల్లా అధికార పరిధిలోని, జగిత్యాల టౌన్ & జిల్లా, మసీదు దగ్గర, ఇస్లాంపూర వద్ద గల 340.40 చదరపు గజాలు లేదా 265.24 చదరపు మీటర్ల విస్తీర్ణపు భూమి మొత్తంలో సర్వే నం. 1423/A, ఇ.నం. 4-3-227/7 గల గ్రౌండ్ &1వ అంతస్తు కలిగిన ఆర్‌సిసి నివాసిత ఇల్లు యావత్తు యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయుట ద్వారా తనఖా చేయబడినది. **సరిహద్దులు:** తూర్పు: మసూం అలీ ప్లాట్, పశ్చిమం: సాజిద్ ఖాన్ స్థలం, ఉత్తరం: 21 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: IVth క్లాస్ ఎంప్లాయీస్ ప్లాట్స్. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **13 మార్చి, 2024న** లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**తేది: 13/03/2024**
**ప్రదేశం: హైదరాబాద్**

**అధీకృత అధికారి, HDFC బ్యాంక్ లిమిటెడ్.**


### నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

వేములవాడ, మార్చి 15: వినియోగదారులను ఆకట్టుకునే విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి సూచించారు. వేములవాడ పట్టణంలోని రెండో బైపాస్ రహదారిలో ఏర్పాటు చేసిన గ్రిల్ రెస్టారెంట్‌ను శుక్రవారం ఆమె ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్లు సిరిగిరి రాంచందర్, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేశ్, నిర్వాహకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యేకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

వేములవాడ, మార్చి 15: వేములవాడలో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న ఉచిత కంటి పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యులు నిరంజన్ కుమార్, నరేశ్ రావు, మురళి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చిలుక రమేశ్, కనికరపు రాకేశ్, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, రాజు, సుమంత్ రెడ్డి, నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది ఆంజనేయులు, వెంకటరమణ, మణెమ్మ, ఆకాశ్, భార్గవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు అండగా ఉంటాం

డబుల్ బెడ్రూం పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, మార్చి 15: నిరుపేదలకు అండగా ఉంటామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఆయన డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లల్లో సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్డీవో రమేశ్, ఎంపీపీ వెంకటరమణారెడ్డి, తహసీల్దార్ జావిద్ అక్బర్, ఎంపీటీసీ స్వప్న, నాయకులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బోయినపల్లి, మార్చి 15: గంగాధరలోని క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, తహసీల్దార్ పుష్పలత, తడగొండ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి పాల్గొన్నారు.

### ఎంపీడీవోను అభినందించిన డీఆర్డీవో

బోయినపల్లి, మార్చి 15: బోయినపల్లి ఎంపీడీవో జయశీలను ప్రశంసిస్తూ డీఆర్డీవో శేషాద్రి లేఖ పంపించారు. మండలంలో ఇంతకు ముందు 472 మంది మాత్రమే ఉపాధి పనులకు రాగా, జయశీల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నెల రోజుల్లోనే 1434 మందికి జాబ్ కార్డులు ఇచ్చి, పనులకు వచ్చేలా ప్రోత్సహించారు. ఈ మేరకు ఆయన ఎంపీడీవోను ప్రశంసిస్తూ లేఖ పంపించారు.

### తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి

చందుర్తి, మార్చి 15: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అధికారులను ఆదేశించారు. మండలంలోని మర్రిగడ్డ గ్రామాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులను పరిశీలించారు. నీటిని పొదుపుగా వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇక్కడ డీపీవో వీరబుచ్చయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ ఉన్నారు.

కోనరావుపేట, మార్చి 15: గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమి సూచించారు. నాగారం గ్రామంలో పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఇక్కడ డీపీవో వీరబుచ్చయ్య, ఎంపీవో మీర్జా తదితరులున్నారు.

### విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

చందుర్తి, మార్చి 15: మల్యాల జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకుడు, మండల కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్ శుక్రవారం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఎంపీటీసీ రమేశ్ రావు, నాయకుడు రమేశ్ పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆలయంలో కుంకుమ పూజలు

రుద్రంగి, మార్చి 15: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో లలితాదేవీకి చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, మహిళలు శుక్రవారం కుంకుమ పూజలు, స్థాపిత దేవతా హవనం, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, శనివారం ఆలయంలో యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కలెక్టరేట్, మార్చి 15: కీటక జనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బార్న్ డిసీజెస్ కంట్రోల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్‌మోహన్‌రావు ఆదేశానుసారం డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు అధ్యక్షతన డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులకు కీటక జనిత వ్యాధుల నివారణపై శిక్షణ ఇచ్చారు. డైరెక్టర్ డాక్టర్ నాగయ్య, స్టేట్ కన్సల్టెంట్ సైదులు, రజిత, డా.నయీమ్ జాన్, లింగం, మోహన్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

### మహిళల రక్షణే ధ్యేయం

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: మహిళా రక్షణే ధ్యేయంగా షీ టీం పని చేస్తున్నదని షీ టీం ఏఎస్ఐ ప్రమీల తెలిపారు. నారాయణపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో షీ టీం కార్యక్రమాలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు, యువతులను వేధించే పోకిరీలపై ఫిర్యాదు చేసే విధానం, వారిపై తీసుకునే చట్టపరమైన చర్యల గురించి తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, తదితరులున్నారు.

### పుస్తెమట్టెలు అందజేత

ముస్తాబాద్, మార్చి 15: ముస్తాబాద్ గ్రామ పంచాయతీ కార్మికురాలు నల్ల మల్లవ్వ-అశోక్ దంపతుల కూతురు పూజిత వివాహానికి ఎంపీపీ జనగామ శరత్‌రావు పుస్తెమట్టెలు పంపించగా, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, నాయకులు ముక్క మల్లయ్య, మిడిదొడ్డి శంకరయ్య, సోషల్ మీడియా వారియర్ బద్దిపడిగె నందు, దుబ్బాక రాజు, సుంచు గణేశ్, శీలం వెంకటేశ్, రాజు, సుదర్శన్ అందజేశారు. ఎంపీపీ జనగామ శరత్ రావుకు మల్లవ్వ-అశోక్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు

### పంటల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, మార్చి 15: గొల్లపల్లిలోని వంగల నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మక్క చేనును కరీంనగర్ జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం సందర్శించారు. వ్యవసాయ అనుభవ పరిశీలనలో భాగంగా గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ విద్యార్థుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా. కే మదన్‌మోహన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, విద్యార్థులు మనస్విని, మైత్రేయి, శ్రీప్రియ, శ్రీషరెడ్డి, సుష్మాబాయి ఉన్నారు.

### రాజన్న సన్నిధిలో పంచాయతీరాజ్ కమిషనర్

వేములవాడ టౌన్, మార్చి 15: వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కాత్యాయని దర్శించుకున్నారు. ఆలయంలో వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు స్వామి వారి ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రొటోకాల్ పర్యవేక్షకుడు శ్రీరాములు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

కోనరావుపేట, మార్చి 15: బావుసాయిపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన పంబల్ల భూమయ్య కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బైరగోని రాజేశం, నాయకుడు గంగాధర్ ఉన్నారు.

### వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి

వేములవాడ రూరల్, మార్చి 15: వినియోగదారులు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని సీపీటీసీపీ ఈసీ మెంబర్ జాన్సీ శుక్ల పేర్కొన్నారు. అగ్రహారం డిగ్రీ కళాశాలలో శుక్రవారం కామర్స్, ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవానికి జాన్సీ శుక్ల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకులు మధురాజేశ్, అఫ్సారీ ఉస్మాని, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజేశ్, ప్రభాకర్, శ్రీనివాసులు, కరుణ, నారాయణ, నర్సయ్య, అంజాద్‌అలీ పాల్గొన్నారు. అలాగే, పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ వినియోగదారుల దినోత్సవానికి డీఎస్‌వో జితేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ రాజగోపాల్, ఈసీ సభ్యురాలు జాన్సీ శుక్లా, వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతి ప్రకాశ్ శుక్లా, నాయబ్ తహసీల్దార్ నవీన్, రాజిరెడ్డి, శాఖాధిపతులు శ్రీదేవి, రవికుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ టీచర్‌కు ప్రేరణ అవార్డు

ముస్తాబాద్, మార్చి 15: పోతుగల్ అంగన్‌వాడీ టీచర్ జంగ గీత హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ చేతుల మీదుగా ప్రేరణ అవార్డు అందుకున్నారు. పోతుగల్ అంగన్‌వాడీ కేంద్రంలో మిల్లెట్స్ ప్రోగ్రాం విజయవంతం చేసినందున ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, ఐసీడీఎస్ డైరెక్టర్ నిర్మల, దివ్యాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ శైలజ చేతుల మీదుగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరవింద, అంగన్‌వాడీ టీచర్ గీతను శాలువాలతో సన్మానించి, అవార్డులు అందజేశారు.

### అంకిత భావంతో పని చేయాలి

కలెక్టరేట్, మార్చి 15: కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొందిన వారు అంకితభావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆకాంక్షించారు. విధి నిర్వహణలో చనిపోయిన ఇద్దరు వీఆర్‌వోల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శుక్రవారం ఆయన అందజేశారు. ఇక్కడ కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి ఉన్నారు.

### నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

గంభీరావుపేట, మార్చి 15: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు పేర్కొన్నారు. మండలంలోని మల్లుపల్లి, మక్తనాయక్ తండా శివారులో పంట పొలాల వద్ద ఏర్పాటు చేసిన ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్ ఫార్మర్‌ను రైతులతో కలిసి సెస్ డైరెక్టర్ ప్రారంభించారు. లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

ఇల్లంతకుంట, మార్చి 15: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పేర్కొన్నారు. మండలంలోని రేపాక, సోమారంపేట, వెంకట్రావుపల్లి, ఇల్లంతకుంట, వంతడుపుల, కందికట్కూర్, పొత్తూరు గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రజాహిత కార్యక్రమం చేపట్టారు. ఎంపీ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

### పాఠశాల వార్షికోత్సవం

గంభీరావుపేట, మార్చి 15: మండలంలోని గోరంటాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల హెచ్ఎంలు వేణుగోపాల్, బాలరాజు, ఎంపీటీసీ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ అంజమ్మ, నేతలు లక్ష్మణ్, తిరుపతి, బాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పాల్గొన్నారు.